APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

డీలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి 2వ

స్పీకర్‌కు అందిన సుప్రీంకోర్టు నోటీసులు 2వ

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 13-03-2025 | సంపుటి : 15 | సంచిక : 230 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

అభివృద్ధి, ప్రగతి

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.. అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ ప్రసంగం

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మె.టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడి

హైదరాబాద్- నీలగిరివార్త : అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు

మిగతా 2వ పేజీలో...

27 వరకు అసెంబ్లీ

- 17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్..21, 22 తేదీల్లో చర్చ
- బిఎసి సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్- నీలగిరివార్త : అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల

మిగతా 2వ పేజీలో...

సభకు విధిగా హాజరు కావాలి



- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీలో సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్- నీలగిరివార్త : అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ

మిగతా 2వ పేజీలో...

కాంగ్రెస్ పాలన అట్టర్‌ఫ్లాప్!

- గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం
- గవర్నర్ చేత అన్నీ అబద్ధాలు చెప్పించారు
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్ - నీలగిరివార్త : గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలలు పేలవమైన, అట్టర్ ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం

మిగతా 2వ పేజీలో...

శాసనసభకు కేసీఆర్ హాజర్

స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్- నీలగిరివార్త : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా

మిగతా 2వ పేజీలో...

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

- గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్- నీలగిరివార్త : గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు.

2వ

గవర్నర్ ప్రసంగంలో పస లేదు

బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్- నీలగిరివార్త : గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించా మని, ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.

2వ

ప్రభుత్వ విద్యారంగం అధ్వానం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్

హైదరాబాద్ - నీలగిరివార్త : తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైన వారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో

మిగతా 2వ పేజీలో...

మహిళా సాధికారిత టిడిపి పేటెంట్

- ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట
- విద్యా ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

అమరావతి- నీలగిరివార్త : తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని, చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తు చేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి

మిగతా 2వ పేజీలో...

20 రోజుల పాటు అసెంబ్లీ జరపాలి

- బిఎసి సమావేశంలో డిమాండ్ చేశాం
- మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్- నీలగిరివార్త : కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు..

మిగతా 2వ పేజీలో...

గెలిస్తే మంత్రి పదవి!

- రేసులో కాంగ్రెస్ నేత విజయశాంతి
- ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన సినీనటి
- ఎమ్మెల్యే కోటాలో అన్యూహంగా టికెట్
- కీలక పదవిపై గతంలో అధిష్టానం హామీ
- ఇప్పుడు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్
- సీఎం వద్ద ఉన్న శాఖల్లో ఒకటిచ్చే ఛాన్స్
- హైకమాండ్ తీరుతో రేవంత్ స్పందనపై సర్వత్రా ఆసక్తి

బ్యూరో చీఫ్- నీలగిరివార్త :

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసిన ముగ్గురు విషయం చర్చనీయాంశంగా మారింది. హైకమాండ్ కోటాలో ఎమ్మెల్సీ అయిన విజయశాంతికి త్వరలోనే మరో కీలక పదవి దక్కనుందనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీల ఎంపికలో ఢిల్లీ మార్క్ కనిపించింది. విజయశాంతి పేరు చివరి నిమిషంలో వినిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బీజేపీ, బీఆర్ఎస్‌లో పని చేసిన విజయశాంతి 2023 ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో చేరారు. టీఆర్ఎస్ ఎంపీగా ఉద్యమ సమయంలో పని చేసారు. ఆ తర్వాత పార్టీలో వచ్చిన విభేదాలతో కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఆ టైంలోనే ఆమెకు కీలక పదవి ఇస్తామని నాటి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ ఠాక్రే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత

మిగతా 2వ పేజీలో...

ప్రజల వెంటే వైసీపీ పయనం

- ప్రతిపక్షంలో కూర్చోవడం నాకు కొత్తేమీ కాదు
- మూడునాలుగేళ్ల తరవాత మళ్లీ మనదే అధికారం
- వైసిపి ఆవిర్భావ వేడుకల్లో జగన్ ఉద్ఘాటన

అమరావతి- నీలగిరివార్త : అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరైన వైఎస్ జగన్.. మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ఇవాళ 15వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోంది. ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధికారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమాధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు. జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన.. ఇవాళ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఫీజు పోరు గురించి ప్రస్తావించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నేతలంతా పాల్గొన్నారు. ప్రజాభ్యుదయమే పరమావధిగా ఎదుగుతున్న వైఎస్సార్‌సీపీ సవాళ్లనే సోపానాలుగా మార్చుకుంది. ప్రజాసమస్యల

మిగతా 2వ పేజీలో...

జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం

టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ

నీలగిరి వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు.బుధవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీ లోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించి వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

- **గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి**
- **ఎమ్మెల్సీ కవిత డిమాండ్**

హైదరాబాద్- నీలగిరివార్త :

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలం గాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

గవర్నర్ ప్రసంగంలో పస లేదు

బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్- నీలగిరివార్త :

గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యు మెంట్‌గా ఉంటుందని ఆశించా మని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థిని లకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసం గం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

డీలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి

హైదరాబాద్- నీలగిరివార్త : నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలను కుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం' అని లేఖలో పేర్కొన్నారు.

గెలిస్తే మంత్రి పదవి!

మొదటిపేజీ తరువాయి..

విజయశాంతి మౌనం దాల్చారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని భావించినా అవకాశం దక్కలేదు. దీంతో, ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల వేళ పార్టీ అధ్యక్షుడు ఖర్గేతో ఢిల్లీలో భేటీ అయ్యారు. చివరకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ టికెట్ సంపాదించుకున్నారు. ఈ విషయం కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చకు కారణమైంది. అంతేకాదు, త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో విజయశాంతికి అవకాశం దక్కుతుందని ప్రచారం సాగుతోంది. మరో ఆరుగురికి మంత్రులుగా అవకాశం ఉండడంతో, సీఎం వద్ద గల పలు శాఖల్లో ఏదో ఒక శాఖను రాములమ్మకు ఇచ్చే ఛాన్స్ ఉందనే చర్చ జరుగుతోంది. అయితే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో సీఎం రేవంత్‌రెడ్డి పాచికలు పారలేదనే వాదనలు ఉండగా, విజయశాంతికి టికెట్టు ఇవ్వడం, అలాగే మంత్రి పదవి ఇచ్చే అవకాశంపై ముఖ్యమంత్రి ఏవిధంగా స్పందిస్తారనే సందిగ్ధత పార్టీ శ్రేణుల్లో నెలకొంది.

20 రోజుల పాటు అసెంబ్లీ జరపాలి

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వాద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపె, వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు.

స్పీకర్‌కు అందిన సుప్రీంకోర్టు నోటీసులు

- **ఈ నెల 25లోగా సమాధానం చెప్పాలని ఆదేశం**
- **స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ**
- **శాసనవ్యవస్థ, న్యాయవ్యవస్థ అధికారాలపై చర్చోపచర్చలు**

బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :

పదిమంది ఫిరాయింపు ఎంఎల్ఏల అనర్హత వేటు విషయంలో బుధవారం కీలకపరిణామం చోటు చేసుకున్నది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద రావుకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్ని రోజుల్లో ఫిరాయింపు ఎంఎల్ఏల అనర్హతపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో? చెప్పాలని సుప్రిం కోర్టు నోటీసుల్లో స్పష్టంగా కోరింది. నోటీసులకు ఈనెల 25వ తేదీలోగా సమాధానం చెప్పాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజాగా సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులకు స్పీకర్ గడ్డం ఏమని సమాధానం చెబుతారనే విషయం ఇపుడు ఆసక్తిగా మారిన అంశమైన నేపథ్యం. 2023లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ నుండి గెల్చిన పది మంది ఎంఎల్ఏలు అధికారపార్టీలోకి ఫిరాయించిన విషయం తెలిసిందే! అప్పట్లో ఫిరాయింపుల రాజకీయానికి తెరలేపిన కేసీఆర్ 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ళల్లో టీడీపీ, కాంగ్రెస్ కు చెందిన 23 మంది ఎంఎల్ఏలు, 18 మంది ఎంఎల్సీలు,నలుగురు ఎంపీలను బీఆర్ఎస్ లోకి చేర్చుకున్న విషయం కూడా అందరికీ తెలిసిందే! తాను అధికారంలో ఉన్నపుడు యధేచ్ఛగా ఫిరాయింపులకు పాల్పడిన కేసీఆర్ ప్రతిపక్షంలోకి రాగానే ఫిరాయింపుల కు రేవంత్ పాల్పడటాన్ని మాత్రం తట్టుకోలేకపోతున్నారు. అందుకనే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పదిమంది ఎంఎల్ఏ లపై వెంటనే అనర్హత వేటువేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టుల్లో కేసులు వేశారు. మొదట బీఆర్ఎస్ వేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. అసెంబ్లీ స్పీకర్ వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకునేది లేదని హైకోర్టు స్పష్టంగా తేల్చేసింది. కాకపోతే అనర్హత వేటు విషయంలో ఏదో ఒక నిర్ణయం త్వరతగతిన తీసుకోమని మాత్రం స్పీకర్ కార్యాలయానికి సూచించింది.

గతంలో స్పందించని కోర్టులు !

గతంలోస్పందించని న్యాయస్థానాలు ఇపుడు స్పందించకూడదని ఏమీలేదు.కాకపోతే స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదే ఇప్పుడు ప్రశ్న? సుప్రిం కోర్టు జారీచేసిన నోటీసులపై స్పీకర్ స్పందించక పోయినా, లేదా శాసనవ్యవస్థ అధికారాల్లోకి న్యాయ వ్యవస్థ జొరబడకూడదనే విషయాన్ని గుర్తుచేస్తు నోటీసులకు సమాధానం ఇచ్చినా సుప్రింకోర్టు ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

స్పీకర్ చర్యపై సర్వత్రా ఉత్కంఠ

సుప్రింకోర్టునోటీసులజారీనేపథ్యంలో స్పీకర్ ఏమిచేస్తారనే? విషయంపై సర్వత్రా ఉత్కంఠ పెరిగిపోతోంది. స్పీకర్ అధికారాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునేందుకు లేదు. ఎంఎల్ఏల అనర్హతపై ఫలానా సమయంలోగా లేదా ఇంత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ రూల్ బుక్ లో ఎక్కడా లేదు. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం పార్టీలకు, ఎంఎల్ఏలకేకాదు చివరకు కోర్టులకు కూడా లేవు. ఐతే ఏ విషయంలో అయినా స్పీకర్ నిర్ణయం తీసుకుంటే దాన్ని చాలెంజ్ చేస్తూ ఎవరైనా కేసు వేస్తే దాన్ని సమీక్షించే అధికారాలు కోర్టులకు ఉన్నాయి. ఇదే విషయం లోక్ సభ స్పీకర్ గా పనిచేసిన సోమ్ నాథ్ చటర్జీ హయంలో నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఫిరాయింపు ఎంపీల పార్లమెంటు,అసెంబ్లీ స్పీకర్ల నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకునేందుకు లేదని సమావేశంలో తీర్మానించారు. అదే తీర్మానాన్ని చటర్జీ రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు పంపారు. ఆ తర్వాత ఏమైందో?తెలీదు కాని ఫిరాయింపు ఎంపీల అనర్హత వేటువిషయంలో కోర్టులో విచారణ జరగలేదు.

అధికారాల విషయంలో ఘర్షణ వాతావరణం

ఇటు సుప్రింకోర్టు అటు స్పీకర్ గనుక అధికారాల పరిధి విషయంలో గట్టిగా నిలబడితే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ తప్పదనే అనిపిస్తోంది. ఇదేవిషయాన్ని రేవంత్ రెడ్డి కూడా ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తాము వేసిన పిటీషన్ల విషయంలో కోర్టులో ఎందుకు ఇంతసీరియస్ గా స్పందించలేదని రేవంత్ సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఫిరాయింపు ఎంఎల్ఏలపై ఎట్టి పరిస్థితుల్లోను అనర్హత వేటుపడదని రేవంత్ గట్టిగానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నోటీసులకు స్పీకర్ స్పందన ఏమిటో చూడాల్సిందేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

సభకు విధిగా హాజరు కావాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు.ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలామంది బీఆర్ఎస్ పట్ల సైలెంట్‌గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి.వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్‌గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్‌గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

అభివృద్ధి, ప్రగతి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తు న్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత ప్రభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు.

ప్రజల వెంటే వైసీపీ పయనం

మొదటిపేజీ తరువాయి..

పరిష్కారంపై మడమ తిప్పకుండా పోరాటాలు చేస్తోంది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రాజకీయాల్లో నైతిక విలువలను చాటిచెప్పిన వైఎస్ జగన్ 'నేను విన్నాను.. నేను ఉన్నానంటూ' ప్రజలకు భరోసా ఇస్తున్నారని అన్నారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో నేడు 15వ ఏట అడుగుపెడుతున్నాం. కోట్లాది మంది ప్రజలు ఆకాంక్షల దిశగా అడుగులు వేసిన పార్టీగా వైసిపసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజల ఆశలకు ఒక రూపం ఇచ్చిన ఘనత పార్టీ సభ్యులదన్నారు. ఈ మూడేళ్ళలోనే.. మూడు దశబ్దాల అభ్యుదయం కన్పిస్తోందన్నారు. అధికారం కోసం కొట్లాడే రాజకీయం కాకుండా సేవ చేయడంలో పోటీ చూపిస్తోంది కాబట్టే ఇంత ప్రజాదరణ దక్కుతోంది అన్నారు. జగన్ పాలనలో సంక్షేమానికి గట్టి పునాది వేశాం. అది మన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని సజ్జల అన్నారు. ప్రతి కుటుంబం కుంగిపోతున్న తరుణంలో.. విద్యా, వైద్యం అందిస్తూ సమగ్ర మార్పునకు కృషి చేశారు. చదువు కొనాల్సిన అవసరం లేకుండా.. చదువుకునే పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రాజకీయంగా అన్ని వర్గాలకు సాధికారత తీసుకొచ్చాం. మహిళలకు నిజమైన సాధికారత దిశగా అడుగులు వేశామని సజ్జల పేర్కొన్నారు.మనకు ప్రత్యర్థులు ఎవరూ లేరు...ప్రజల్ని మోసం, దగా చేసే వారే ప్రజలకు ప్రత్యర్థులు. అటువంటి వారి కుయుక్తులకు చెక్ పెట్టాలి. మిగిలిన పార్టీలకు మనకు పొంతన లేదు. శాశ్వతంగా ప్రజల మన్ననలు పొందేలా నిలబడే పార్టీ మనది.ప్రజల జీవితంలో మమేకం అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు' అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

మహిళా సాధికారిత టిడిపి పేటెంట్

మొదటిపేజీ తరువాయి..

ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తు న్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత విరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంట్గా ÷ర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమరావతి బ్రతికిందన్నారు. నేడు మరల

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 13-3-2025

03

విద్యార్థులను మోసం చేసింది చంద్రబాబు

ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి

నీలగిరి వార్త

కర్నూలులో జరిగిన యువత పోరు కార్యక్రమంలో హాజరు

ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాల ద్వారా విద్యార్థులను, నిరుద్యోగులకు ఆశచూపి గెలిచిన తర్వాత యువతను మభ్యపెట్టి మోసం చేసింది చంద్రబాబే అని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పెర్కొన్నారు. బుదవారం నాడు వైఎస్సార్సీపీ అధినేత/మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి అండగా యువత పోరు కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు శ్రీ యస్వీ మోహన్ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ 3 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,5 త్రైమాసికల ఫీజు రీయింబర్స్మెంట్,వసతి దీవెన క్రింద బకాయిపడ్డ 4600 కోట్లు వెంటనే చెల్లించాలని, ఇచ్చిన మాట ప్రకారం నిరు ద్యోగులకు భృతి క్రింద నెలకు 3వేల రూపాయలు ఇవ్వాలని యువతకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం మన జగనన్న చేపట్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు,సమన్వయకర్తలు,జిల్లానాయకులు,7 నియోజకవర్గ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి కళ్ల జోళ్లు అందింస్తున్నాం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కంటి చూపు సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి కళ్ల జోళ్లు అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం భిక్నూర్ మండలం జంగంపల్లి మహాత్మా జ్యోతి రావు ఫూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దృష్టి లోపం కలిగిన విద్యార్థినులకు కళ్ల జోళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగిందని. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమం క్రింద జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుచున్నదని, దృష్టి లోపం కలిగిన విద్యార్థులకు కళ్ల జోళ్ల ను ఉచితంగా అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్ల స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు అవసరమైన కళ్లద్దాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో 77 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ లోని కిచెన్, స్టోర్ రూం లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతూ, ఈ నెల 21 నుండి ప్రారంభం అయ్యే వార్షిక పరీక్షలో మంచి ప్రతిభ కనబరచి, ఉత్తమ మార్కులను పొందాలని, హార్డ్ వర్క్ చేయాలని తెలిపారు. స్కూల్ లో ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆప్తమాలిస్ట్ డాక్టర్ రవీందర్, ఆర్బ్ ఎస్కే డాక్టర్ మనోజ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి, ప్రిన్సిపాల్ విమలా దేవి, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసిన కేటీఆర్...

కూకట్ పల్లి మార్చి 12 నీలగిరి వార్త

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద అనుమతి లేకుండా డ్రోన్ ఎగరవే సినందుకు కేటీఆర్ తో పాటు మరికొం తమందిపై మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. కాగా తనపై నమో దైన కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై నేడు విచారణ జరిగింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ పై కేసు నమోదు చేశారని తక్షణమే కేసు కొట్టివేయాలని పిటిషన్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. అయితే 2024 జులై 26న ముందస్తు అనుమతి లేకుండా మేడిగడ్డ బ్యారేజ్ ను కేటీఆర్ అతని అనుచరులు సందర్శించారని అనుమతి లేకుండా డ్రోన్ కూడా ఎగరవేశారని పోలీసులు కేసు నమోదు చేశారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరించారు. మేడిగడ్డ ప్రాజెక్టు తెలంగాణకు ఎంతో కీలకమని ప్రాజెక్ట్ నిషేధిత జాబితాలో ఉండటం వలన అక్కడికి ఎవరికి అనుమతి లేదన్నారు. పర్మిషన్ లేకుండా తన అనుచరులతో ప్రాజెక్టు వద్దకు వెళ్లడమే కాకుండా డ్రోన్ కూడా ఎగరవేశారని వీరి లాగానే రేపు మరొకరు డ్రోన్ ఎగరేసే అవకాశం ఉందనీ ఫలితంగా ఇది డ్యాం భద్రతకు ముప్పు వాటిల్లుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. ఇరువైపుల వాదన విన్న హైకోర్టు న్యాయమూర్తి తదుపరి విచారణ ఈనెల 18కి వాయిదా వేశారు.

నిజంగా యర్రగొండపాలెం చెరువు మాయం..?

- మండలంలో విలువైన అసైన్మెంట్ భూములు అన్యాక్రాంతం..?
- లంచాలమత్తులో కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు..?
- చెరువులో సాగుకు విధ్యుత్ శాఖ అధికారుల చేతివాటం..?
- ప్రభుత్వ ఆస్తుల్ని అప్పానంగా కాసులకు "అమ్ముకుటుంనా" ఉద్యోగులు..?
- ప్రభుత్వ ఉద్యోగులు బినామీలతో చెరువు తొట్టి ఆక్రమణలు..?
- చెరువు కబ్జా పై సమగ్ర విచారణ చేపట్టాలంటూ ప్రజాసంఘాలు డిమాండ్..?
- రెవిన్యూ,ఇరిగేషన్ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..?

యర్రగొండపాలెం టౌన్ (యం.గురవయ్య) : నీలగిరి వార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా గొలుసుకట్టు చెరువు లను తవ్వించి నాటి పాలకులు వ్యవసాయ రంగాన్ని కొత్తపుం తలు తొక్కించారు.నీటిపారుదలలో తమకు తామే సాటి అని చాటుకున్నారు.తదనంతర కాలంలో సుభిక్షంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో క్రమంగా తన గత వైభవాన్ని కోల్పోయింది. నాటి ఆనవాళ్లను నేడు భూతద్దం పెట్టి వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికి అక్కడక్కడ ఉన్న ఆ ఆనవాళ్లు నేడు క్రమంగా కనుమరుగవుతూన్నే కనిపిస్తు న్నాయి.వివరాల్లోకెళితే యర్రగొండపాలెం మండలంలో చెరువులు మాయమవుతున్నాయి.కోట్లాది రూపాయల వీటి భూములు అన్యాక్రాంతమవు తున్నాయి.ఒకప్పుడు నిండు కుం డలా కళకళలాడుతున్న చెరువు ఇప్పుడు నామరూపాలు లేకుండా పోయింది.కనుచూపు మేరలో సుమారుగా 400 ఎకరాల విస్తీర్ణం గల చెరువు ఇప్పుడు చిన్నచిన్న గుంతలుగా కుచించుకుపోయాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు లంచాల మత్తులో ఉంటూ పట్టించుకోవడం లేదు.దీంతో అలుసుగా తీసుకొని చెరువును యథేచ్ఛగా కొందరు బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారి పేర్లతో అగ్రవర్ణాల పె(గ)ద్దలు యథేచ్ఛగా ఆక్రమించి సాగు చేస్తుండటం సిగ్గుచేటుగా భావించాల్సి ఉంది.ఒకప్పుడు చెరు వుకు నీరు చేరితే వేల ఎకరాల భూమి సాగుచేస్తూ సస్యశ్యా మలంగా ఉండేది.ప్రస్తుతం ఈ యర్రగొండపాలెం చెరువు దుస్థితి అగమ్యగోచరంగా మారింది.ప్రభుత్వ ఆస్తులే కదా..అవి ఏమైతే మనకెందుకేలే అన్నట్లుగా కొందరు లంచగొండి అధికా రులు ఉండడంతో కబ్జాలు,ఆక్రమణలు ఎక్కువయ్యాయి. చివ రకు చెరువులను కూడా వదలడం లేదు.ఎంతో ముందు చూపు తో వేలాది ఎకరాలను కేటాయించి చెరువులను ఏర్పాటుచేస్తే ఇప్పుడు పెద్దపెద్ద చెరువులన్నీ మాయమవుతున్నాయని ప్రజలు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదు చేసినా స్పందించరు...

ఎర్రగొండపాలెం పట్టణంలో జరుగుతున్న చెరువుల ఆక్రమణల పై నియోజకవర్గ స్థాయి నాయకులు,ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యా దు చేసినా అధికారుల నుంచి స్పందన లేదు.వి చారణ పేరుతో జిల్లా అధికారులు పరిశీలిస్తారు.ఆక్రమణల పై ఏమి నిర్ణయం తీసుకున్నారో చెప్పకుండానే వెళ్తున్నారని స్థానికులు చెప్తున్నారు.ఆ తరువాత మండల అధికారులు మొదట్లో జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందేందుకు హడావుడి చేస్తారు.ఆ తర్వాతహొగప్‌చుప్‌గా ఉండిపోతారు.తూతూ మం త్రంగా నివేదికలు నివేదికలు తయారు చేసి జిల్లా అధికారులకు పంపుతారు.ఇలాహొ ఏడాదికి రెండుసార్లు చెరువులను సర్వే చేయిస్తారు. ఒక్కసారి కూడా ఆక్రమణదారుల పై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఈ విషయం పై సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను వివరణ అడిగితే ఒకరి పై ఒకరు చెప్పుకుంటన్నారు. ఇప్పటికైనా ఆక్రమణలకు గురైన చెరువు భూములను గుర్తించి వారి పై చర్యలు తీసుకో వాలని,ఎర్రగొండపాలెం పట్టణంలోని చెరువును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.ఆక్రమణల పై వివరణ అడిగేందుకు అధికారులను ప్రయత్నించగా అందుబాటులో లేరు.

కోసమెరుపు :- ఎర్రగొండపాలెం చెరువు తొట్టి ఆక్రమణల పై సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణదారుల ముసుగులో ఉ న్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి,తద్వారా వారి పై రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలంటూ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి..

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎమ్మిగనూరు, నీలగిరి వార్త

ఘనంగా 12.03.2025 ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ మతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై. రుద్రగౌడ్ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

వేడుకలలో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ వెయ్యడం జరిగింది. అనంతరం వైయస్ఆర్ కూడలిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ సేవల్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని , పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ, ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై. రుద్రగౌడ్ గారు మీడియాతో మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన వెనుక ఉన్న ప్రజా సంక్షేమ లక్ష్యాలను, పార్టీ ప్రస్థానాన్ని వివరించారు. "వైయస్ జగన్ నవరత్నాల రూపంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారు. సామాజిక న్యాయాన్ని నెలకొల్పుతూ, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా ప్రభుత్వాన్ని నడిపించారు" అని ఆయన పేర్కొన్నారు.

2011లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపన రోజు నుంచే ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని ప్రజలకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తోంది. రాజకీయ ఒత్తిళ్లను తట్టుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతూ, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడటమే పార్టీ ప్రధాన లక్ష్యం.

2019లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 151 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి భూకంప విజయాన్ని నమోదు చేసింది. వైయస్ జగన్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రతి వర్గానికి ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధిని సాధించారు.అమ్మ ఒడి విద్యను ప్రోత్సహించేందుకు తల్లులకు రూ. 15,000 ఆర్థిక సహాయం.ఆరోగ్య పేదలకు మెరుగైన వైద్యం కోసం రూ. 5 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు. రైతు భరోసా %-% రైతులకు ఏడాదికి రూ. 13,500 ఆర్థిక సహాయం.చేయూత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆర్థిక అభివృద్ధికి నేరుగా డబ్బులు జమ.బి వైఎస్సార్ ఆసరా మహిళా సంఘాలకు రుణాల మాఫీ ద్వారా ఆర్థిక స్వావలంబన.

వైఎస్సార్ హౌసింగ్ గృహ నిర్మాణం ద్వారా లక్షల కుటుం బాలకు ఇల్లు.నాడు-నేడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక.

వైఎస్సార్ పింఛన్ కానుక వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నెల నెలా ఆర్థిక సహాయం.బివైఎస్సార్ కాపు నేస్తం కాపు వర్గానికి ఆర్థికంగా చేయూత.

సున్నా వడ్డీ రుణాలు మహిళలకు, రైతులకు, చిన్న వ్యాపా రస్తులకు సున్నా వడ్డీ రుణాల ద్వారా ఆర్థిక ప్రోత్సాహం.

వైఎస్సార్ వసతి దీవెన కళాశాల విద్యార్థులకు హాస్టల్ ఫీజు భర్తీ.వైఎస్సార్ విద్యా దీవెన -విద్యార్థుల చదువుకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.

జగనన్న గోరుముద్ద ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పోషకాహారం అందించే పథకం. జగనన్న వసతి దీవెన పేద విద్యార్థులకు వసతి సౌకర్యాల కోసం ఆర్థిక సహాయం.బి

ఈ పథకాలన్నీ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకు వచ్చాయి. ప్రతి ఒక్క వర్గానికి సహాయంగా నిలిచిన వైయస్ జగన్ ప్రభుత్వం, పేద ప్రజలకు స్వాభిమానం, ఆత్మగౌరవాన్ని అందించింది.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి రాష్ట్ర జిల్లా/నియోజకవర్గ మండల పట్టణ/గ్రామ అనుభంద విభాగాల కమిటీ సభ్యులు, మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, మండల కన్వీనర్లు, సర్పంచులు,ఎంపీటీసీ లు,నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నెలలో గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం: టిఎఫ్ డిసి చైర్మన్ దిల్ రాజు

కూకట్ పల్లి మార్చి 12 నీలగిరి వార్త

తెలంగాణ చలనచిత్ర అవార్డులకు సంబంధించి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు టి ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి విది విధానాలు ఖరారు చేసిన విషయం తెలిసిందే.ఈ వివరాలను నిర్మాత దిల్ రాజు మీడియా సమావేశం నిర్వహించి వెల్లడించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నంది అవార్డుల పేరిట చలనచిత్ర పురస్కారాలిచ్చే వారని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఈ కార్యక్రమం జరపలేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో 2014 నుంచి 2023 వరకు విడుదలైన చిత్రాల్లో ప్రతి ఏడాదికి సంబంధించి ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక మేరకు హైదరాబాద్ ను ఇంటర్నేషనల్ హబ్ గా మార్చడానికి సినిమా రంగాన్ని కూడా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. అవార్డులకు ఎంట్రీలు పంపాల్సిన నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని వారం రోజులు అన్ని ఎంట్రీలను తీసుకొని ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేసి ఏప్రిల్ లో ఘనంగా అవార్డులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ సినిమా రంగానికి విశేష సేవలు అందించిన పైడి జయరాజ్ కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని ఇప్పటికే ప్రముఖ నటులు ఏం ప్రభాకర్ రెడ్డి పేరు ఉన్న ప్రజాదరణ పొందిన చలనచిత్రానికి అవార్డును కొనసాగిస్తూ ఫీచర్ ఫీలింగ్ కేటగిరీలో మొట్టమొదటిసారిగా ఉర్దూ భాష చిత్రాలకు కూడా అవార్డు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. గద్దర్ చలనచిత్ర అవార్డులకు సంబంధించి దరఖాస్తులు ఏసీ గార్డ్స్ లోని తెలంగాణ చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మార్చి 13 నుండి అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయన్నారు.

ముఖ్య కేటగిరీలు ఇవే

ఫీచర్ ఫిల్మ్ .జాతీయ సమైక్యతపై చలనచిత్రం. బాలల చలనచిత్రం. పర్యావరణం హెరిటేజ్ చరిత్రలపై చలనచిత్రం. డెబిట్ ఫీచర్ ఫిల్మ్. యానిమేషన్ ఫిలిం. డాక్యుమెంటరీ ఫిలిం.



షార్ట్ ఫిలిమ్స్. ఇతర కేట గిరీలు తెలుగు సినిమాలపై బుక్స్ విశ్లేషణాత్మక వ్యా సాలు ఆర్టిస్టులు టెక్నీషి యన్లకు వ్యక్తిగత అవార్డులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

నేను ఎలాంటి తప్పు చేయలేదు,నాపై తప్పుడు ఆరోపణలు చేసినటువంటి వారిపై కఠిన చర్యలు

రాష్ట్ర కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ కుమార్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి12:

నాపై అసత్య తప్పుడు ప్రచారాలు,ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర కాంట్రాక్ట్ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ కుమార్ తెలిపారు. అలాగే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై తప్పుడు ఆరోపణల్లో ఏలాంటి నిజరూపాలు లేవని తప్పుడు వార్తలు సృష్టిస్తూ నేను సమాజంలో మంచి ఎదుగుదలను చూసి నాపై ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలను సృష్టిస్తున్నారు.కానీ ఇలాంటి తప్పుడు ప్రచారాలపై ఎలాంటి నిజం కాదని కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తను విద్యార్థుల వద్ద ఫీజు వసూలు చేసి సొంతానికి వాడుకున్నట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని దానిని పూర్తిగా ఖండిస్తు న్నానని అన్నారు. తను సంఘ అధ్యక్షుడిగా ఉండడం గుట్టక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.త్వరలో ఇందుకు సంబంధించిన వారి బండారాన్ని బట్టబయలు చేస్తాననీ ఆయన అన్నారు.

ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలి

జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 12:

మెదక్ జిల్లా పోలీసు కార్యాల యంలో బుధవారం రోజు జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపుతూ అందరు ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా సంతోషంగా హోలీ పండగ జరుపుకోవాలని అని అన్నారు.అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడపి జరిమానాలకు రోడ్డు ప్రమాదా లకు కారకులై జైలు పాలు కావద్దు అని అన్నారు.హోలీ పండగ వేళ మన తోటి అడపడుచులపట్ల గౌరవ ప్రదంగా నడుచు కోవాలని పండగ వెళ అనవసరంగా కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దు అని అన్నారు.గొడవలకు (అల్లర్లకు) పాల్పడితే అస్సలు ఉపేక్షించేది లేదు అని,చర్యలు తీవ్రంగా ఉంటాయి అని అన్నారు.గతంలో పండగ వేళ మద్యం మత్తులో చెరువులు, కుంటాల వద్ద స్నానాలకు వెళ్ళి ప్రమాదలకు గురి అయి ఎన్నో కుటుంబాలకు విషాదన్ని మిగిల్చారని అన్నారు.మద్యం మత్తులో ఎవరు కూడా చెరువులు కుంటాల వద్దకు వెళ్ళి ప్రమాదలకు గురి కావద్దు అని అన్నారు.చిన్న పిల్లలు తమ తల్లి తండ్రుల సమక్షంలోనే స్నానాలుకు వెళ్లాలని అతి ఉత్సహంతో ప్రమాదలకు గురి కవద్దు అని అన్నారు.పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు భాద్యతగా దృష్టి పెట్టాలని,మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉంటుందని అని అన్నారు. మన ఆనందం శాశ్వతం కావాలి,కానీ క్షణికానందం కోసం హోలీ పండగ వేళ తప్పులు చేసినా,ప్రమాదాల బారినపడిన,మీ అజాగ్రత్త వల్ల మరొకరు ప్రమాదానికి గురైనా మీ కుటుంబం మొత్తానికి హోలీ పండగ ఓ చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుందని అని అన్నారు. మద్యాహ్నం 12 గంటల వరకు జరుపుకొని తరవాత ఎవరు రోడ్ల పైకి రాకుండా ఎవరి ఇంటి వద్ద వారు సంతోషంగా జర్పు కోవాలని అన్నారు.జిల్లాలోని ప్రజలందరికీ ఈ హోలీ పండగ మీ జీవితాన్ని రంగులమయం చేయాలని కోరుకుంటూ జిల్లా ఎస్పీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

వ్యాపార,వృత్తి,ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 12:

బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని ఇందుకుగాను సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరమని మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా,శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,జడ్పీ సీఈవో ఎల్లయ్య,డీడబ్ల్యూ హైమావతి,అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి,ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ,గిరిజన సంక్షేమ అధికారిని,నీలిమ,మెప్మా పీడీ ఇందిరా,సిడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య,లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని,జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలని మన దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఒక మహిళనని మహిళలందరూ ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాణిస్తున్నారన్నారు. మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు.80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నా రు.వరకట్న,గృహహింస కేసులు అరికట్టడానికి నడుం బిగించాలన్నారు.మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు.వ్యాపార, వృత్తి,ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు.మహిళా దినోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అనేక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభి వృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. రాచరిక వ్యవస్థ లో కూడా మహిళలకు సముచిత స్థానం ఉండేదని,సమాన పనిగంటలు సమాన వేతనం గురించి గతంలో సంఘటిత పోరాటమే ఈనాటి స్ఫూర్తిదాయకమని తెలిపారు మహిళా సాధికారత దిశగా ముందుకు పోవాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచు తున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు.అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రత్యేకంగా క్రీడలు నిర్వర్తించడం జరిగింది.ఆ క్రీడలలో గెలిచిన వారికి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు స్వరూప,హేమ,భార్గవి, వెంకటరమణ,పద్మలత, జిల్లాలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీకి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నేత షబ్బీర్ అలీకి కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో గెలిచి మంత్రి పదవులు చేపట్టి ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు అండగా ఎనలేని సేవలు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పరంగా అహర్నిశలు కృషి చేసిన ఘనత షబ్బీర్ అలీకే దక్కిందన్నారు. పదవిలో లేకున్నా ఎల్లప్పుడు ప్రజా సంక్షేమమే కోరుకోవడంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఆలయాలకు, పేద ప్రజలకు సొంత నిధులతో తన వంతు సహకారం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత 44 ఏళ్లుగా కొనసాగడమే కాకుండా పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం కార్యకర్తల్లో, నాయకుల్లో మనోధైర్యం నింపుతూ ఇప్పటికీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా బలమైన క్యాడర్ తో తిరుగులేని నాయకుడిగా ఉన్న అపర భగీరథుడన్నారు ప్రస్తుత ఎమ్మెల్సీ స్థానాల్లో ఆయనకు అవకాశం ఇస్తారని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఆశించారని ఎమ్మెల్సీ రాకపోవడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు ఆవిరయ్యాయన్నారు ప్రజానాయకుడైన షబ్బీర్ అలీకి మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి మంత్రివర్గంలో సముచిత స్థానం ఇచ్చి ఆయన సేవలు ప్రభుత్వంలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కాంగ్రెస్ కార్యకర్తగా విన్నవిస్తు నియోజకవర్గ ప్రజల పక్షాన అభ్యర్థిస్తున్నామన్నారు.

సిరిసిల్ల సరిహద్దుల్లో భారీ బందోబస్తుతో కట్టడి చేసిన పోలీసులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న దర్శనంకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు గట్టి బందోబస్త రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని బుధవారం రోజున హల్చల్ చేస్తున్న అఘోరీ రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు అయిన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామం వద్ద మరోసారి ప్రత్యక్షమైంది. అఘోరీ వేములవాడకు వస్తున్నట్లు సమాచారం అందడంతో అప్రమత్తమైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సిద్దిపేట నుండి సిరిసిల్ల వచ్చే రహదారి మధ్యలో జిల్లా సరిహద్దు ప్రాంతమైన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అఘోరీ సిద్దిపేట- సిరిసిల్ల మార్గంలోని జిల్లెల్ల వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. సుమారు 50 మంది పోలీసులు సరిహద్దు జిల్లెల్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.పోలీసులు అడ్డుకోవడం పట్లఅఘోరీ ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.

పూలే అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం

డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.
బుదవారం మహాలక్ష్మి వీధి గుమ్మి పుల్లయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశం దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ జాతీయ సమితి సభ్యులు భోయిని అశోక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరుపోతుల కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఇడుగురాళ్ల భూమేశ్వర్ నరేష్ దుర్గం రాజేందర్ శేఖర్ నరసయ్యతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటికి హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యక పోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలక వర్గాలు అమలు చేయడం లేదన్నారు.కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు సామాజిక ఉద్యమ పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. జనాభా ప్రతిపాదికంగా దళితులకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయింపులు జరగాలని ఆయన కోరారు. సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ బిల్లు కోసం కొరకు ఈ సమావేశంలో చర్చించి చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గాంధారి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఎస్పీ ఆకస్మిక పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, ఎస్సై , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరమేశ్వరి స్టోర్ పునః ప్రారంభోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజుతో కలిసి స్టోర్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి . వేములవాడ పట్టణంలోని "పరమేశ్వరి స్టోర్" పునః ప్రారంభోత్సవం సంధర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజుతో కలిసి స్టోర్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు తదితరులు. అనంతరం స్టోర్ యజమానులు మోటూరి మధుదూస కృష్ణ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా కొండ దేవయ్య జన్మదిన వేడుకలు

బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తాను

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం మరియు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం కార్యాలయంలో మరియు మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో కాపు సత్రంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం పుట్టిన రోజు సందర్భంగా బీసీ సాధికారిత సంఘం పక్షాన మున్నూరు కాపు సంఘం పక్షాన ఘనంగా బీసీ సాధికారిత సంఘం నేతలు మున్నూరు కాపు సంఘం నేతలు పలువురు సన్మానించారు. బీసీ సాధికారిత సంఘం విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ కొండ దేవయ్య అన్ని బీసీ కులాల సమక్షంలో సన్మానం చేసుకోవడం చాల గొప్పతనమని మున్నూరు కాపు కులస్థులకె కాకుండా బీసీ కుళాలందరికి సేవ చేయాలని బీసీ కులాలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి పరంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చి నిస్వార్థంగా సేవ చేస్తుండడం చాల గర్వించదగినదని నరేందర్ అన్నారు జిల్ల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బోప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణం కొరకు సత్ర నిర్మాణం కోసం కొండ దేవయ్య ఎనలేని కృషి చేశారని మున్నూరు కాపుల అభివృద్ధితో పాటుగా అన్ని బీసీ కులాల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారని బొప్ప దేవయ్య అన్నారు బీసీ సాధికారిత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మారం కుమార్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం వచ్చేంతవరకు జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్ట బద్ధమైన రిజర్వేషన్లు కల్పించేవరకు బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య పొలాస నరేందర్లు పోరాడుతూనే ఉండాలని మారం కుమార్ అన్నారు.బీసీ సాధికారిత సంఘం సమావేశమునకు హాజరైన జిల్లాకు చెందిన వివిధ బీసీ కుల సంఘాలకు చెందిన జిల్లా అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను మరియు కథలాపూర్ బీమారం మండలాలకు నూతనంగా నియమించబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సిరిసిల్లా పట్టణ నూతన మేన్ కమిటీ యువత మహిళ కమిటీలను కొండ దేవయ్య పోలాస నరేందర్ నియామక పత్రాలు అందజేసి వారిని సన్మానించారు అలాగే రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చింతకుంట వెంకటేశ్ ను నియమించి నియామక పత్రాన్ని అందించి వారిని సన్మానించడం జరిగింది చివరన సన్మాన గ్రహీత కొండ దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపుల సమస్యలతో పాటుగా బీసీ సాధికారిత సంఘం పక్షాన బీసీల ఐక్యత వారి సంక్షేమం బీసీల రిజర్వేషన్ల కోసం బీసీలకు రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర మంత్రి వర్గంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వము బీసీ కులగణన చేపట్టాలని అందుకు తీవ్రంగా కృషి చేస్తానని సన్మాన గ్రహీత కొండ దేవయ్య అన్నారు సమావేశం అనంతరం కాపు సంఘ భవనము ఆవరణలో కొండ దేవయ్య మొక్కను నాటారు సమావేశంలో గాజుల బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి మహేష్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్స్ ఇప్పపుల అజయ్ కొండ కనుకయ్య నామాల పోచెట్టి సంఘ నేతలు కూరగాయల కొమురయ్య గోపు బాలరాజు సత్తినేని శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు కాపు,బీసీ సంఘం నేతలు తీగల శేఖర్ ప్రధాన కార్యదర్శి,గౌడ్,ఆంకారపు మహేష్ జిల్లా యువత అధ్యక్షులు,గుజ్జే శివరామ్ జిల్లా యువత ప్రధాన కార్యదర్శి,కందుకూరి రామా గౌడ్ కన్వీనర్ ప్రోగ్రామ్స్ కమిటీ, తార జిల్లా మహిళ అధ్యక్షులు గాదె స్రవంతి జిల్లా మహిళ అధ్యక్షులు జగిత్యాల మెరుగు జల జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్వాల్ ప్రమీల కొత్వాల్ వాని ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు ఇళ్ళందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉయ్యాల భూమయ్య కుంభం రవి సాయి కృష్ణ కైరి పర్షరాములు జక్కని రవి అన్నారపు వేణుగోపాల్ పల్లదంది సాయి కృష్ణ,బాలసాని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో సొంత పార్టీ ఎమ్మెల్యేల పైన ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి



కూకట్ పల్లి మార్చి 12 నీలగిరి వార్త

అసెంబ్లీలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో విపక్ష బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేస్తుంటే మీరేం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సభలో వారు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే మీరు కనీసం స్పందించడం లేదు కదా నోరు మెదపడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వ విప్ లు పనితీరు మార్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ అన్ని విషయాలు మాట్లాడాల్సిన అవసరం లేదని తప్పకుండా ఒక్కో ఎమ్మెల్యే ఒక అంశంపై మాట్లాడాలని ఆయన సూచించారు. కాగా అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వరి రైతులను రూ 500 పంట బోను ఇస్తున్నామని మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు ఉచిత బస్సు రూ 500 గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 25 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెప్పారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని ఆయన తెలిపారు.గవర్నర్ చేత కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవైపు గవర్నర్ ప్రసంగిస్తుండగానే మరోవైపు బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనలు చేశారు.

ఘనంగా కలకోట్ల రాజేష్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి మార్చి12 నీలగిరి వార్త

ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల ఉపాధ్యక్షులు సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్ 30వ జన్మదినం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా లూయిస్ ఆదర్శ ఆందుల పాఠశాలలోని విద్యార్థులకు ఆయన పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభరాణి అనిల్ చిట్టి మరియు రేనుకుంట్ల ప్రమోద్ రాజేష్ జన్మదిన సందర్భంగా 2500 విద్యార్థులకు విరాళం చేసినారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బిక్షపతి సిలివేరి దయాకర్ ఆర్వం సుమన్ వీరేష్ రవి విజయ్ మాస్ తదితరులు పాల్గొన్నారు.

తెవివి పేరు మార్పు తగదు

పేరు మార్చే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి: నీల నాగరాజు

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు,తెవివి పూర్వ అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం పేరును మార్చి ఈశ్వరీబాయి యూనివర్సిటీగా మార్చాలనే ప్రక్రియను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.ఉన్నత విద్యామండలి నుండి వచ్చిన ప్రతిపాదనను వర్సిటీ అధికారులు తిరస్కరించాలన్నారు. తెలంగాణ ఉద్యమకాలంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మాదిరిగా తెలంగాణలో కూడా ఉండాలని ఉమ్మడి జిల్లా ప్రజల కోరిక మేరకు విశ్వవిద్యాలయానికి తెలంగాణ పేరు పెట్టారని గుర్తు చేశారు.సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలంగాణ పేరుతో ఏర్పడిన తెవివి పేరు మారిస్తే ఉపేక్షించేది లేదన్నారు.ఎన్నో ఉద్యమాలతో ఏర్పడిన యూనివర్సిటీ 500 పై చిలుకు ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.ఇప్పటికీ రాష్ట్ర బడ్జెట్లో ప్రతీసారి యూనివర్సిటీ కి అరకొర నిధులు కేటాయిస్తూ మొండి చేయి చూపిస్తున్నారు, ఇలాంటి తరుణంలో యూనివర్సిటీ పేరుని మార్చి దాని ఉనికిని పోగేట్టే చర్యలు మానుకోవాలని,అధిక బడ్జెట్ కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్,రంజిత్,సత్యం,మధు,అరవింద్,దరాంసింగ్, ఈశ్వర్,శ్రీరామ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి ఆర్డీవోగా వీణ బాధ్యతల స్వీకరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి ఆర్డీవోగా వీణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి పుష్పగుచ్చం అందించారు. కామారెడ్డి లో ఆర్డిఓ గా పని చేసిన శ్రీనివాస్ రెండు నెలల క్రితం పదవీ విరమణ పొందారు. అప్పటినుండి ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నె ప్రభాకర్ ఇన్చార్జి ఆర్డీఓగా కొనసాగుతున్నారు. హైదరాబాదు నుండి వచ్చిన వీణ ప్రస్తుతం పూర్తిస్థాయి ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెకు వివిధ తహసీల్దారులు, రెవిన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.

అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో పురస్కరించుకొని ఆర్ పిలకు డ్రస్ కోడ్ దుస్తులను అందజేత

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందా నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలలో భాగంగా చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆర్.పి (రిసోర్స్ పర్సన్స్) లకు డ్రెస్ కోడ్ (ఏకరూప) దుస్తులను డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి , ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి , బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ పి లకు డ్రెస్ కోడ్ లు అందచేసి ,కేక్ కట్ చేసి, అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .

ఈ సంధర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళల కోసం ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని, మహిళ సోదరీమణులందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని మహిళ లు వంటింటికె పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని,ఆర్థిక స్వాలంబన పొందాలని,పురుషులతో సమానంగా పోటీ పడలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. 'స్త్రీ' లేకపోతే జననం లేదు!

'స్త్రీ' లేకపోతే గమనం లేదు!

' స్త్రీ' లేకపోతే సృష్టిలో జీవం లేదు!

'స్త్రీ 'లేకపోతే అసలు సృష్టి లేదు!

సమాజాన్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అదే విధంగా తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటు, భార్యగా బాగోగులు చూస్తు, దాసిలా పనిచేస్తు కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివందనాలు తెలియచేసారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు.. వారందరిని స్మరించుకుంటూ స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి పెళ్లి అయ్యి మళ్ళీ శిశువుకు జన్మనిచ్చే వరకు ప్రతి దశలో అమ్మ వలె, అన్న వలె, మేన మామ వలె అండగా ప్రభుత్వం నిలుస్తుంది అని మహిళలు

అన్ని రంగాలలో నిలవాలని, మహిళ సాధికారికత సాదించాలని, మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు అని, తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాలు తాకేలా ఘనంగా నిర్వహించుకోవలని ,మహిళ లోకంకు మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంచే విధంగా వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దివ్యంగుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి

వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వికలాంగుల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుర సుధీర్ విజ్ఞప్తిలి

ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదురుకుంటున్న పలు ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ అన్నారు వికారాబాద్ జిల్లా కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి

వస్తే వికలాంగులకు 6000 పింఛన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ పెన్షన్ పెంచకపోవడంతో వికలాంగుల సమాజం ప్రస్తుతం ఇస్తున్న 4000 పెన్షన్ తమ అవసరాలకు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నందుర ముఖ్యమంత్రి వెంటనే పింఛన్ను 6000 పెంచే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయడంతో పాటు రాష్ట్రంలో వికలాంగులపై రోజురోజుకు పెరిగిపోతున్న దాడులు అత్యాచారాలు అఘాయిత్యాలను అరికట్టేందుకు వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకునేలా అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు పరిగి మండల్ అధ్యక్షులు పసుల చెంద్రయ్య. దోమ మండల్ అధ్యక్షులు. ఎం చుక్కయ్య శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర హీనునిగా మిగిలిపోతాడు

గద్దల సుకుమార్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు

కూకట్ పల్లి మార్చి12 నీలగిరి వార్త

అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మీద మాట ఇచ్చి నిలబెట్టుకోలేని సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కాల్పించకే ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యాలని ఎం ఆర్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రము వద్ద చేస్తున్న దీక్ష 3 వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అదే రోజు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మరియు ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో ఎస్సీల వర్గీకరణ అమలు అయ్యేలాగ అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిలకు న్యాయం చేస్తామని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లకు వర్గీకరణ అమలు చెయ్యం అంటే ఆయన చరిత్ర హీనుడిగా మాట నిలబెట్టుకోలేని చేతగాని ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేశాడని మాదిగల గొంతు కోశాడని ఆవేదన వ్యక్తం చేశాడు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకొని మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎస్సీల వర్గీకరణకు రేపు జరగబోయే అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధత కల్పించి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు సంపూర్ణమైన న్యాయం చేయాలని లేని పక్షంలో మాదిగ జాతి నుండి కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తీవ్ర వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేసిన 30 ఏళ్ల పోరాటం

ఉద్యోగాల కోసం అని అలాంటి ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయకుండా మళ్లీ ఎన్నడో ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేసిన ఫలితం ఉండదని మళ్లీ మాదిగలు ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చే సంవత్సరం వరకు నష్టపోతారని దీనికి రేవంత్ రెడ్డి కారణమని ఇంత అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకిగా చరిత్రను నిలిచిపోతాడని హెచ్చరించారు. ఆయనకు రాజకీయంగా అండగా నిలబడింది మాదిగలు అని ప్రతిసారి వేదికల మీద చెప్పిన రేవంత్ రెడ్డి మాదిగల కష్టంతో గెలిచిన రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మించి ఇప్పుడు మాదిగలకే ద్రోహం చేస్తున్నాడని ఈ మోసానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాదిగల నుండి తీవ్ర నిరసన భవిష్యత్తులో తప్పకుండా వస్తుందని రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోకపోతే రేవంత్ రెడ్డిని గద్దె దించే వరకు మాదిగలు అహర్నిశలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తారని భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన బాధలు ఎలాంటి ఉద్యమాల కైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు వర్గీకరణ ఇప్పుడు ఈ నోటిఫికేషన్లలో అమలు చేయించుకోకపోతే మాదిగలు తీవ్రస్థాయిలో నష్టపోతారని మాదిగలు మేల్కొని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడానికి రేపటినుండే సిద్ధంగా ఉండాలని మాదిగలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నద్దునూరి రఘు నాగేల్లి ప్రశాంత్ కొలగాని కళ్యాణ్ మందపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జెఎన్టీయూ హైదరాబాద్‌లో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన వర్క్‌షాప్

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (సహకారంతో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన వర్క్‌షాప్ మార్చి 12, 2025న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ లీడర్‌షిప్ అవుట్‌రీచ్ %డ% వెల్‌బీయింగ్ (గోలో) నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ అడ్మిషన్ బిల్డింగ్‌లోని గోల్డెన్ జుబిలీ హాల్లో జరిగింది.

కార్యక్రమాన్ని యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, డాక్టర్ పి. రఘురామ్, డాక్టర్ టి. మాధవి కుమారి లాంఛనంగా ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌కు డాక్టర్ టి. మాధవి కుమారి (ప్రొఫెసర్ %డ% ఎస్ సి, ఎస్ టి సెల్ కోఆర్డినేటర్, సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన డాక్టర్ పి. రఘు రామ్, ఓబియ , పద్మశ్రీ మరియు డాక్టర్ బి.సి. రాయ్ నేషనల్ అవార్డు గ్రహీత. ఆయన కీమ్స్ -ఉషాలక్ష్మీ బ్రెస్ట్ డిసీజ్ సెంటర్ వ్యవస్థాపక డైరెక్టర్ మరియు ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ అధినేత.

సెషన్‌లో డాక్టర్ రఘు రామ్ బ్రెస్ట్ క్యాన్సర్‌ను తొందరగా గుర్తించడం ఎంత ముఖ్యమో వివరించారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ సంవత్సరానికి ఒకసారి స్క్రీనింగ్ మ్యామోగ్రామ్ చేయించుకోవాలి అని సూచించారు. అంతేకాకుండా, మొబైల్ యాప్ గురించి ఆయన పరిచయం చేశారు. ఈ యాప్ 11 భారతీయ భాషల్లో బ్రెస్ట్ హెల్త్ సంబంధిత ముఖ్యమైన సమాచారం అందిస్తుంది.

వర్క్‌షాప్‌లో ప్రధాన సందేశాలు:

తొలిదశలో గుర్తించడం ప్రాణాలను కాపాడుతుంది %-%



క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా అధిక తీవ్రత కలిగిన చికిత్స అవసరం లేకుండా చేస్తుంది.

అవగాహన చాలా కీలకం %-% మ్యామోగ్రఫీపై అపోహలు తొలగించేందుకు సరైన అవగాహన అవసరం.

కుటుంబ సహకారం ఎంతో ముఖ్యం %-% తల్లి, భార్య, అక్కచెల్లెమ్మల ఆరోగ్యం కోసం పురుషులు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ప్రోత్సహించాలి.

ఈ వర్క్‌షాప్‌కు విద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు పెద్ద ఎత్తున హాజరై బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన, నివారణపై తమ భాగస్వామ్యాన్ని ప్రకటించారు.

యువత ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

మార్చ్ 16వ తేదీ అదివారం ఉదయం 6 గంటలకు అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని తులసి వనం నందు అవని ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5 కే రన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ని, హఫీజ్పేట్ కార్పొరేటర్ శ పూజిత గౌడ్ ని కలిసి ట్రస్ట్ చైర్మన్ శిరీష సత్తూర్ ఆహ్వానించారు.

బంగారు గొలుసు తెంచుకుని పరార్ అయున చైన్ స్నాచర్

కూకట్‌పల్లి మార్చి 12 నీలగిరి వార్త

హౌసింగ్ బోర్డులో చైన్ స్నాచింగ్ జరిగింది.టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళని నీళ్లు ఇవ్వమని అడిగిన స్నాచర్ ఇంటి లోపలికి వెళ్లిన మహిళ వెంటే వెళ్లి ఆమె మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన స్నాచర్ సీసీటీవీ కెమెరాలో రికార్డయిన దృశ్యాలు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

వేములవాడ బిజేపి పట్టణ కమిటీలు ఎన్నిక

పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ బిజేపి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి గా అక్కపల్లి వివేక్ రెడ్డి ఉపాధ్యక్షులుగా కటుకం శ్రీనివాస్ అన్నం నరసయ్య కోశాధికారిగా పోత్తూరి వెంకటేష్ కమిటీ సభ్యురాలుగా సామల శివాని మరియు మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వెల్ది రాధిక ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా గడ్డమీది శ్రీనివాస్ యువ మోర్చా పట్టణ అధ్యక్షునిగా కీసరి యశ్వంత్ ను నియమిస్తూ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ నియామక పత్రాలను అందజేయడం జరిగింది.వీరి పదవులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేశారు ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని కమిటీ సభ్యులను ఆదేశించడం జరిగింది. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలియజేశారు పార్టీ క్రమశిక్షణలో అందరూ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపు నీయడం జరిగింది అని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు ప్రభుత్వ నియామక ఫలితాలను నిలుపుదల చేయాలి

నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 3వ,రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే అంతవరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్1,గ్రూప్2, గ్రూప్3 అన్ని రకాల పోటీ పరీక్ష ఫలితాలను వర్గీకరణ అమలు అయ్యేంతవరకు నిలుపుదల చేయాలని రాష్ట్ర స్థాయి రిలే నిరాహార దీక్షలు కార్యాచరణ పిలుపునివ్వడంతో బుధవారం ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 3వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతిరాల నాగయ్య,మాజీ జెడ్ పి టి సి గల్ల వెంకటేశ్వర్లు,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మీసాల శరత్ బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద వెంకటేశ్వర్లు,రెడపంగు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు గుండుపంగ బాబు, ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, కోశాధికారి సోమపంగు రవీంద్ర,పల్లె క్రాంతి,రెడపంగు రాజేష్,మెరిగ గురవయ్య,మేరిగ సాయి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు గంజి శివ

నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ, తరగతి విద్యార్థులకు గంజి చంద్రమౌళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజి శివ పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు క్రమశిక్షణతో, ఏకాగ్రతతో సన్నద్ధం కావాలని కోరారు. దాతలు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా,ఎండి ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ డ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య,మేదరమెట్ల సుబ్బారావు,కర్నె వెంకటేశ్వర్లు,బొడ్డు గోవిందరావు, ముషం సత్యనారాయణ,కొండ లింగారావు, పుప్పాల రవికుమార్,బెలిగిని హరీష్, యల్లయ్య,దేవరం వెంకటరెడ్డి, సోమేశ్వరరావు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శాంతి సమావేశం

దేవరకొండ నీలగిరి వార్త

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్డీవో కార్యాలయం లో బుధవారం ఆర్డీవో రమణారెడ్డి అధ్యక్షతన శాంతి సమావేశం ముస్లిం హిందూ పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆర్డీవో రమణారెడ్డి ఏఎస్పీ మౌనికలు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కో రారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ ముస్లిం మత పెద్దలు హిందూ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి ఎంపీడీవోగా పివిఎస్ రామకృష్ణ శర్మ బాధ్యత స్వీకరణ

నాంపల్లి నీలగిరి వార్త మార్చి 12:

మండల నూతన ఎంపీడీవో గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఈసందర్భంగా ఆయనకు మండల సిబ్బంది పూల మొక్కఅందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఇంతకుముందు ఎంపీడీవో గాపని చేసిన మేరి స్వర్ణ కుమారి సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారుఈ కార్యక్రమంలో ఎంపీఓ ఝాన్సీ జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి

పన్ను చెల్లించని గృహయజమానులకు నోటీసులు జారీ చేసి జప్తు చేయండి

జిల్లా అదనపు కలెక్టర్ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి. పి.రాంబాబు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పురపాలక సంఘము సూర్యాపేట నకు చెల్లించవలసిన ఇంటిపన్నులు,నల్లా బిల్లులు చెల్లించని గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారికి రెడ్ నోటీసులు జారీ చేసి మున్సిపల్ జప్తు చట్టం ప్రకారం ఆస్తులను జప్తు చేసి ఇంటి నల్లా కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్ మరియు సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి పి.రాంబాబు అన్నారు. బుధ వారం నాడు మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో బకాయి పన్ను ల వసూలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 100% పన్నులు వసూలు చేయనిచో సంబంధిత రెవిన్యూ అధికారులు, బిల్ కలెక్టర్ల జీతాలు నిలుపుదలచేయుట జరుగుతుందని అనన్నారు టార్గెట్ ప్రకారం రోజుకు 26 లక్షలు వసూలు చేయాలని ఆదేశించారు. సెలవు దినాలలో కూడా పన్నులు వసూలు చేయాలని ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వబడదని అన్నారు. వివిధ శాఖలలో పనిచేయు ప్రభుత్వ ఉద్యోగులు,విద్యా సంస్థల వారు,ఇతర బకాయి దారులు వెంటనే మున్సిపాల్టీకి పన్నులు చెల్లించాలని, చెల్లించనిచో తగు చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి, ఆర్.ఐ లు పాల్గొన్నారు.

విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలి

ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలని కొరారు. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో పడిం, ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల రోడ్లపాలైనారని ప్రభుత్వం పై విమర్శించారు. గత 10 యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపు చూపింది అని కాంగ్రెస్ ప్రభుతం నకు అధికారం కట్టబెట్టిన ప్రజలకి మళ్ళీ అదే పునరావృతం ఐనదని అన్నారు. ఇప్పటివరకు 8300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల, చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వ అధికారంలో వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న విద్యార్థుల స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని కనీసం ప్రకటన కూడ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్య శాఖ మంత్రిని కూడా ఇప్పటి వరకు నియమించలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఎమ్మెల్యే, ఎంపీ లను అడ్డుకుంటమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో మందుబాబుల అబ్కారీ శాఖకు మంత్రి వుంటాడు కానీ విద్యార్థులకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం అనేది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ నాయకులూ జోసలగడ్డ చరణ్, రామావత్ శ్రీరామ్, సాయి రామ్, శరత్ పాల్గొన్నారు.

పార్టీని నమ్ముకుని పని చేసిన వారికే పదవులు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

గత పదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికి పార్టీని వీడకుండా పార్టీ కోసం పనిచేసిన వారికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ లో పదవులు లభించాయని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో తాను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని చేపట్టానని, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను ఏనాడు పదవులు కావాలని కోరలేదని ఆయన అన్నారు. గతంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గా చెవిటి వెంకన్న యాదవ్ ను రాంరెడ్డి దామోదర్ రెడ్డి నియమించారని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కొన్ని పొరపాట్ల వలన తక్కువ మెజారిటీతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఓడిపోయారని, కాని నల్గొండ పార్లమెంటు ఎన్నికలలో సూర్యాపేట నియోజకవర్గం నుండి 74,500 ఓట్ల మెజారిటీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో చూపించామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు గత పదేళ్ల కాలంలో అనేక కష్టాలు అనుభవించారని, వారికి పార్టీ అండగా వుంటుందని అన్నారు. అనేక మంది నాయకులకు అవకాశాలు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రోత్సాహం అందించారని అన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు జానారెడ్డి, నల్గొండ ఎంపి రఘువీర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. సూర్యాపేట మార్కెట్‌లో రైతులకు, కార్మికులకు, దడవాయిలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో వుంటానని అన్నారు. త్వరలోనే మార్కెట్‌లో అభినందన సభను పెద్దఎత్తున నిర్వహిస్తామని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ యార్డులో ధాన్యం, కందుల కొనుగోలు ను కొప్పుల వేణారెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాస్, డైరెక్టర్ లుగా ధరావత్ వీరన్న నాయక్, దాసరి తిరుమలరావు, నకిరెకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెదవెంకన్న, మేడిమాలెపు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, గోగుల పద్మ, చిన్నోజు నర్సింహా చారి, షేక్ అబ్దుల్ జరీం, ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

చోరీ కేసు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

దేవరకొండ మీనాక్షి ప్లాజా చోరీ నిందితులు ముగ్గురు అరెస్ట్ రిమాండ్

3.5 తులాల బంగారం రికవరీ

నిందితులు టోలి చౌక్ పాతబస్తీ కి చెందిన చోరీ నేరస్తులు

అబ్దుల్ జాఫర్ పై 70 కేసులు నమోదు

2021లో చివరిగా గోల్కొండ పిఎస్ లో రిమాండ్ జెల్

రెండవసారి చోరీయత్నానికి వచ్చి దొరికిపోయిన దొంగలు

నేరస్తులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ ఎస్సైలు కానిస్టేబుల్స్ హెూంగార్డులు

అభినందించి నగదు రివార్డులు అందజేసిన ఏఎస్పి పి. మౌనిక

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం మీనాక్షి ప్లాజా లో నివాసముండే శీలవాసు ఇంటికి తాళం వేసి గత నెల రెండు న, హైదరాబాద్కు పోయిన సందర్భంలో ఇంటి లో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి పట్టపగలే చోరీకి యత్నించి 20 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులు దొరకడంతో అరెస్టు చేసినట్లు దేవరకొండ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం ఏ ఎస్ పి పి. మౌనిక పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఏ ఎస్ పి పి .మౌనిక తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దొంగతనానికి పాల్పడి బంగారాన్ని ఎత్తుకెళ్లిన నిందితులు తిరిగి మరో దొంగతనానికి బస్సులో వచ్చి యాక్టివా బైక్ పై తిరుగుతుండగా సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్టు చేసి బంగారాన్ని రికవరీ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ప్రధాన నిందితులు పాతబస్తీకి చెందిన అబ్దుల్ జాఫర్, ఎండి మోసిన్ ,ఎస్కే మహమ్మద్ రఫీ కలిసి ఈ దొంగతనాల్లో పాల్గొన్నారని జాఫర్ 2001 లో చివరగా దొంగతనం చేసి గోల్కొండ పిఎస్ లో రిమాండ్ అయి జైలుకు వెళ్లాడని అబ్దుల్ జాఫర్ 70 కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. ఈ ముగ్గురు తో పాటు ఫసి అనే వ్యక్తికి దొంగతనం చేసిన బంగారాన్ని అందజేస్తారని అతను ముద్ద చేసి దానిని అమ్మే అందులో కొంత భాగం పొందుతాడని మిగతా భాగాన్ని పంచుతాడని ఆమె తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు వేగవంతంగా దర్యాప్తులో చేయడంలో కృషిచేసిన దేవరకొండ సిఐ నరసింహులు ,ఎస్సైలు నారాయణరెడ్డి ,అజ్మీర రమేష్ ,కోటేష్ లతోపాటు కానిస్టేబుల్స్ హేమానాయక్ ,తిరుపతి ,ఎస్. కే. చాంద్ పాషా ,రాజారాం, ఎస్కే ఇమ్రాన్, కే సతీష్, అంజి ,యాదయ్య ,సోమ్లా హెూంగార్డు సింహాద్రి, లను అభినందిస్తూ రివార్డుతో పాటు నగదును అందించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని సన్మానించిన రాచకొండ శ్రీనివాస్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్,ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించారు. సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్ నందు జరిగిన కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డి మరియు ఇతర డైరెక్టర్ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి, బెలిదె శ్రీనివాసు, గుండా శ్రీధర్,బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, తల్లాడ శ్రీనివాస్, గుండా వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నీలగిరి వార్త గరిడేపల్లి:

గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్‌గా కుర్ర జాస్మిక, డీఈఓ గా జె.హరిక,ఎంఈఓగా కె.యమున, ప్రధానోపాధ్యాయులు గా కె.రమ్యశ్రీ,మరో పది మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం పి.వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు.అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వీరస్వామి,ఉపాధ్యాయిని డి.కవిత,విద్యార్థిని, విద్యార్థులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

బస్సులో పోగొట్టుకున్న సెల్ ఫోను అందించిన డ్రైవర్ కండక్టర్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్, డ్రైవర్ బస్సులో దొరికిన విలువైన మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. నల్గొండ– దేవరకొండ రూట్ లో నడుస్తున్న బస్సులో నాగర్ కర్నూలు జిల్లా చారకొండకు చెందిన ఎస్కే రఫీ తన మొబైల్ ని పోగొట్టుకున్నాడు. కండక్టర్ ఇరుగదిండ్ల శ్రీనివాసులు, డ్రైవర్ కే .ఎస్. రెడ్డి, గమనించి భద్రంగా డిపోలో బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించిన సిబ్బందికి డిపో అధికారులు అభినందనలు తెలిపారు.

చండూరు సిఐగా ఆదిరెడ్డి

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చ్ 12:

చండూరు సిఐగా కే.ఆదిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మల్టీ జోన్ హైదరాబాద్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన సిఐ వెంకటయ్య హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ కు వెళ్లారు. సందర్భంగా సిఐ ఆదిరెడ్డి మాట్లాడారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డికి సన్మానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా నియామకమైన ఆర్కే విద్యా సంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డిని కామారెడ్డి రక్తదాతల సమూహం ఫౌండర్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకే మొట్టమొదటిసారిగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా డాక్టర్ జైపాల్ రెడ్డి నియామకం అభినందనీయమని,వేసవి కాలాన్ని దృష్ట్యా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను,మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి

బాన్సువాడ సబ్ డివిజన్ కార్యాలయం,గాంధారి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర,.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
బుదవారం కామారెడ్డి జిల్లాలోని గాంధారి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన గాంధారి యస్ఐ ఆంజనేయులు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను కేటాయించిన స్థలాన్ని సరిహద్దుగా ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలను పోలీస్ స్టేషన్ పరిధిని పూర్తి వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. మీరు నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ రౌడీ షీట్లను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు.బాన్సువాడ సబ్ డివిజన్ ఆఫీసులో బాన్స్వాడ సబ్ డివిజన్ ఆఫీసర్లతో సమావేశమై సబ్ డివిజన్ సంబంధించిన పోలీస్ స్టేషన్ వివరాలు తెలుసుకొని వాటి సరిహద్దుల గురించి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లాకు బార్డర్ పోలీస్ స్టేషన్ లు ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా చెప్పడం జరిగింది. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్‌కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాసులు, సత్యనారాయణ సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్, బాన్స్వాడ టౌన్ ఎస్ హెచ్ ఓ అశోక్, బాన్స్వాడ రూరల్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు

మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి12
మునగాల:ఆటోచోదకులు పరిమితి మించి కూలీలను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న 5 ఆటోలను మండల కేంద్రశివారులో పట్టుకొని బుధవారం పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఆటోలకు నిబంధనల ప్రకారం ఫైన్స్ విధించారు. అనంతరం ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి., ప్రొఫెషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డితో కలిసి ఆటో డ్రైవర్లకు కూలీలకు అవగాహనకల్పించారు,అనంతరం ఆయనమాట్లాడుతూ, ఆటోచోదకులు డ్రైవింగ్ సీట్ కిరువైపులా కూలీలను కూర్చోబెట్టుకోవటం గాని, పరిమితికి మించి కూలీలు ఎక్కించుకున్న చర్యలు తప్పవని అన్నారు, ఆటో చోదకుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోకు ఆర్ సి,,, పొల్యూషన్ క్లియరెన్స్ ఉండాలని తెలిపారు . కానిస్టేబుల్ శివ, కోటేశ్వరరావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
బుధవారం తూర్పు నియోజకవర్గం పలు కార్యక్రమాల భాగంగా సంఘాల నరేష్ కూతురు నివేదిక సారీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

గత పదేళ్ళలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చెప్పేందుకు తాము సిద్ధం

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ లో చెల్మడ మాట్లాడుతూ గత 15నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృధి పనులను తెలపాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు కాంగ్రెస్ నాయకులకు సవాలు విసిరారు. ఈ మేరకు బుధవారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సాయంతో నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వాటి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50ఏండ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చరిత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో జిల్లాలోని అప్పర్ మానేర్ మిడ్ మానేర్ లోయర్ మానర్ లను పునరుద్ధరించి ఒక్క ప్రాజెక్టు కింద లక్ష ఎకరాల నీరు అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 40 కిలోమీటర్ల మానేర్ 27కిలో మీటర్ల మూలవాగులపై 24చెక్ డ్యాంలు కట్టి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు గుర్తు చేశారు. 2006లో ప్రారంభమైన మిడ్ మానేర్ ను కాంగ్రెస్ పార్టీ పెండింగ్ లో పెడితే కేసీఆర్ నాయకత్వంలో రూ.1500కోట్ల పైచిలుకు నిధులతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. తమపై అసత్య ప్రచారాలు మానుకొని నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి రంగంలోని కలికోట సూరమ్మ చెరువు మల్కపేట రిజర్వాయర్ అప్పర్ మానేర్ ల పెండింగ్ పనుల్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రాజన్న ఆలయ అభివృద్ధి చేయాలని మిడ్ మానేర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లను కోరుతున్నట్లు తెలిపారు. చిల్లర రాజకీయాలు, బిఆర్ఎస్ ను బదనం చేసే పనులు మానుకొని ప్రజల త్రాగునీరు సాగునీటి సమస్యలు తీర్చితే తామే కాంగ్రెస్ నాయకులకు ఘనంగా సన్మానం చేస్తామని తేల్చి చెప్పారు. చెప్పిన పనులన్నీ కాగితాలకే పరిమితం చేయకుండా పూర్తి చేసేలా శ్వేత పత్రం విడుదల చేయాలని పనులన్నీ చేయకపోతే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల్లోకి వెళ్లి వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రశ్నించేలా చేస్తామని హెచ్చరించారు .వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగంలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టిన బిఆర్ఎస్ నాయకులు సమావేశానికి మాజీ జడ్పీ చైర్ పర్సన్ తులా ఉమా ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాజీ ఎంపీపీలు మండల పార్టీ అధ్యక్షులు తదితరులు ఎల్లయ్య రవి దేవయ్య శ్రీకాంత్ రాజు అశోక్ ఏస తిరుపతి కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

రోగులకు పరిమితికి మించి వైద్యం చేయకూడదు

- ప్రధమ చికిత్స మాత్రమే అందించాలి"
- గ్రామీణ వైద్యులకు సలహాలు సూచనలు అందించిన మండలగ్రామీణ వైద్యులసంక్షేమ సంఘంఅధ్యక్షులు
- వెలది వెంకటప్పాచారి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల: మునగాలమండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో తెలంగాణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల కమిటీ సమావేశంలో మునగాల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెలది వెంకటప్పాచారి పాల్గొని గ్రామీణ వైద్యులకు సలహాలు సూచనలు అందించి, వారు మాట్లాడుతూ, పరిమితికి మించి వైద్యం చేయకూడదని రోగులకు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు.రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అర్థాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలోని ఇబ్బందులు ఉన్న ఆర్.ఎం.పి, పి.ఎం.పీ.లకు మనసంఘం తరఫున వారినిఆదుకుంటూ వచ్చాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి యార్లగడ్డ బిక్షం, కార్యదర్శి మురళి,వర్కింగ్ ప్రెసిడెంట్ పులి రాంబాబు, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, గౌరవాధ్యక్షులు ఖాజామొహిద్దిన్, జిల్లానాయకులు ముకుందాపురం సరికొండ, నాగరాజు, లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల లక్ష్మీ నరసయ్య, రాష్ట్రకార్యవర్గ సభ్యులు అనంతరం బ్రహ్మం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంజే,లక్ష్మణరావు,గణపవరం బుర్రి శ్రీను,విజయరాఘవపురం కత్తి వెంకటేశ్వర్లు,రేపాల మహేష్, నరసింహులగూడెం జానీపాషా, బరాకాతి గూడెం బరాఖాత్ గూడెం, శివశంకర్,వివిధమండలంలోని అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల:కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ %డ% ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో, రిలేనిరాహార దీక్షలు స్థానిక రంగా థియేటర్ వద్ద ప్రారంభించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే అంతవరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్1,గ్రూప్2, గ్రూప్3 అన్ని రకాల పోటీ పరీక్ష ఫలితాలను వర్గీకరణ అమలు అయ్యేంతవరకు నిలుపుదల చేయాలని రాష్ట్ర స్థాయి రిలే నిరాహార దీక్షలు కార్యాచరణ పిలుపునివ్వడంతో బుధవారం ఎమ్మార్పీఎస్%డ% ఎం. ఎస్.పి. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది.
ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ %డ% ఎం.ఎస్.పి. జిల్లాఅధికారప్రతినిధి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం.ఎస్.పి.రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎమ్మెస్ పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాఅధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావుమాదిగ,ల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న మాదిగ, ఎం ఎస్ పి నడిగూడెం మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోష య్య, ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మునగాల మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల నాయకులు ఆకారపు కొండల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ కోదాడ మండలనాయకులు పోలంపల్లి దానవీర మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు కొండ సూర్య మాదిగ,తదితరులుపాల్గొన్నారు.

ప్రణయ్ తీర్పు కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి

నల్గొండ జిల్లాకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
కెవిపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి కోట గోపి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మిర్యాలగూడలో 2018 సంవత్సరంలో కులాంతర వివాహం చేసుకున్నందుకు హత్యగావించబడ్డ ప్రణయ్ హత్య కేసు తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు మునగాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని అన్నారు. అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేశారని అన్నారు. మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలుజరిగాయన్నారు, నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు.కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు.ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి ఇదే తరహాలో హత్య చేశారని అన్నారు.కృష్ణను హత్య చేసిన నిందితులకు ప్రణయ్ హత్య కేసు తీర్పు లాగానే ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారా విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కుల వివక్షత, అంటరానితనంపై గ్రామాలలో అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి ఆధునిక యుగంలో ఇంకా కులం పేరుతో దాడులు దౌర్జన్యాలు హత్యలు జరగడం సిగ్గుచేటని తెలిపారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు,మండలనాయకులు సోమపంగు నర్సయ్య,సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

కొత్త బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం నాడు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై, ప్రయాణికులతో వ్యవహరించే విధానంపై అవగాహన కార్యక్రమం కామారెడ్డి సిఐ చంద్రశేఖర్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఎస్ఐమహేష్‌ల ఆధ్వర్యంలో చేయడం జరిగింది.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 12
మునగాల: మండలం, తాడ్వాయి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా అలరించారు. ఉపాధ్యాయులుగాబి.హరిది విజ,జి.ఉమా మహేశ్వర్, బి. నాగచైతన్య, బి.హర్షిత, బి.శివాని, బి. సాయిదివ్య, బి.భానుప్రసాద్, బి.విష్ణుప్రియ, బి.మనోహర్, బి.సాయి, మనీషా,లు తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్. నెమ్మాది ఉపేందర్, ఉపాధ్యాయురాలు అమరగాని సరిత, అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, అంగన్వాడీ ఆయా గుగులోత్ తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మాలోత్ జ్యోతి, హెల్త్ వర్కర్ మాలోత్ భీముడు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగాశ్రీ ఏకశిల చలిదోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నాంపల్లి నీలగిరి వార్త మార్చి,12:
మండలంలోని టిపి గౌరారం శ్రీ ఏకశిల చలిదోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవుని ఆశీర్వాదాలు పొందారు. స్వామి వారికి కట్న కానుకలు సమర్పించారు. అనంతరం పెద్దలు, చిన్నారులు కలిసి జై లక్ష్మీనరసింహస్వామి అంటూ తాళ్లతో రథోత్సవం లాగారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి జె. జయ రామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ వట్టికోటి రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేతల కొండలు పి ఎస్ సి ఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డిస్థానిక మాజీ సర్పంచి కొమ్ము యాదమ్మ బిక్షం, మాజీ ఉపసర్పంచులు ముమ్మడి కృష్ణారెడ్డి, చిలుకూరి బిక్షం మరియు వట్టికోటి నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులుస్థానికులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంటఎండినష్టపోయిన రైతులకు 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలి

సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 12

మునగాల:ఎండిన పంటలకు ముప్పై వేలరూపాయల నష్టపరిహారం అందించాలని సిపిఐఎం జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా అన్నారు. బుధవారం రేపాల లో పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఎండిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. శ్రీరాంసాగర్ ద్వారా రైతాంగానికి నీరందించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ విధానాలతో రైతు లు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.నీటి విడుదల షెడ్యుల్ ను నమ్మి రైతులు బోరు బావుల కింద వరి వేశారని తెలిపారు. వేసంగిలో పంటలు సాగు చేసిన రైతులు నిలువునా మునిగారని చెప్పారు. కాల్వకు సరిపడా నీటి ని విడుదల చేయకపోవడం విడ్డూరంగా వుందన్నారు.పంటలు ఎండిపోవడం తో రైతు లు అప్పుల పాలైయ్యారని చెప్పారు. తీరా పొట్ట దశలో పొలాలు ఎండి పోతున్నా పట్టించుకునే దిక్కేలేదన్నారు. ఇప్పటికే 30వేల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు అప్పుల పాలైయ్యారని తెలిపారు.రైతులకు రుణమాఫీ.రైతు భరోసా.ఐదు వందల బోనస్ పూర్తిస్థాయిలో అందలేదన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. ఆరు గ్యారెంటీ లు అమలుకం నోచుకోలేదన్నారు.అమలు కాని హామీలిచ్చి ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ పోరుబాట కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, సిపిఎం మండలకమిటీసభ్యులు తుమ్మ సతీష్,వ్యవసాయకార్మిక సంఘం మండలకమిటీసభ్యులు పేర్ల వెంకన్న,పార్టీశాఖా కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు,గుండు వీరయ్య,గంట వెంకటేశ్వర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

చిల్పూర్ మండల కేంద్రంలోని చెల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గారు స్వామి వారి కల్యాణ వేడుకను విక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకేత్నిచ్చిన యువకుడ్ని కాపాడిన మట్టేవాడ పోలీసులు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఎల్లం బజారుకు చెందిన ఓ వ్యక్తి వ్యక్తిగత సమస్యలతో రెండింతస్తుల భవనం పైకి చేరుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా మట్టేవాడ పోలీసులు ఆ వ్యక్తిని కాపాడారు వివరాలలోకి వెళితే వరంగల్ పట్టణంలోని ఎల్లం బజార్ కు చెందిన కట్టుకోజు శివకుమార్ అనే వ్యాపారి ఎల్లం బజార్ లోని ఆదర్శ వీధి గల మహబూబ పంచధన్ కాలేజీ ఎదురుగా ఉన్న రెండంతస్తుల బిల్డింగ్ పైకి వ్యక్తిగత సమస్యలపై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా స్థానికులు వెంటనే డైల్ హండ్రెడ్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న మట్టవాడ బ్లూ కోర్టు సిబ్బంది ఆ వ్యక్తిని బిల్డింగ్ పై నుంచి కిందికి దించి రక్షించి సురక్షితంగా తన కుటుంబ సభ్యులకు అప్పగించారు పోలీసులు దీంతో నగర ప్రజలు మట్టవాడ సిబ్బంది ఫైర్ సిబ్బందిపై హర్షం వ్యక్తం చేశారు.

ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణకు 25 శాతం రిబేటు సదుపాయాన్ని వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రజలు స్వతహాగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్. ఎస్ ద్వారా ప్రజలకు వెసులుబాటు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్లారెస్ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులైజేషన్ కు సంబంధించిన ప్రోసీడింగ్ లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం అన్ని మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు తమ సందేహాలను హెల్ప్ డెస్కులలో సంప్రదించవచ్చని తెలిపారు. బఫర్, ఎఫ్ టి ఎల్, చెరువులు, కుంటలు వంటి నిషేధిత జాబితాలో ప్రాంతాలను మినహాయిస్తే, ఇతర ప్రాంతాలలోని ప్లాట్లకు ఆన్ లైన్ లో సులభంగా అనుమతి లభిస్తుందని అన్నారు. చెరువులు నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ వెల్లడించారు. ది 26-8 -2020 నాటి వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగి గతంలో ఎల్ ఆర్ ఎస్ కొరకు ఒక వెయ్యి రూపాయలు చెల్లించిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ లాగిన్ ద్వారా ఫీజు చెల్లించి ఫీజులు 25% పొందాలని అన్నారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే రానున్న కాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే ఆస్కారం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ అంబేద్కర్ టిపిఓ సోమయ్య, టి పిఓ ఎస్ శశికుమార్, ఆర్ఓ కళ్యాణి,ప్రసాద్ పాల్గొన్నారు.

మార్కెట్ తీసుకువచ్చే రైతు పంట తూకం వేసే దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ చెల్లించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రైతులు కష్టపడి పంట పండించి ఇట్టి పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకొస్తే అనేక రకాలుగా చార్జీలు వసూలు చేస్తున్నారు రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలంటే బస్తాలుతూకం వేసే దడువాయి చార్జీలను మార్కెట్ కమిటీలు భరాయించే విధంగా ఉండాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమి డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జెడిఎం శ్రీనివాస్‌ని వరంగల్ కార్యాలయంలో కలిసి మెమోరాండం అందించడం జరిగింది. రైతులు కష్టపడి పంట పండించి మార్కెట్కు తీసుకొస్తే అనేక రకాలుగా రైతుల పంటలపై చార్జీలు వేయడం జరుగుతుంది .ఇట్టి తూకం ఒక రైతుకే అవసరం కాదు ఇట్టి పంటను కొనుగోలు చేసే వారికి కూడా అవసరమే కాని రైతునుండే ఇట్టి చార్జీలు వసూలు చేయడం రైతులపైనే భారం పడుతుంది రైతులపై భారం తగ్గించాలంటే పంటను కొనుగోలు చేసేవారు కూడా సగం రూపాయలను మార్కెట్ అధికారులు ఇప్పించాలి లేదంటే మార్కెట్ కమిటీలే ఇట్టి రూపాయలనుదాడువాయిలకు చెల్లించాలి మార్కెట్కు రైతులు అమ్మిన పంటపై ఆదాయం సంవత్సరానికి కోట్ల రూపాయలలో వస్తుంది ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్లకు ఆదాయం రైతుల అమ్మిన పంటపై వచ్చినప్పుడు దాడువాయులకు రైతుల వద్ద నుండి మినహాయించి మార్కెట్ కమిటీ నుంచే వీరికి ఇట్టి రూపాయలను ఇప్పించి రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నీ ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ కోరడం జరిగింది జేడీఎం శ్రీనివాస్ కి మెమో రా%శీ%డం అందించినారు రైతులకు మార్కెట్లో కొన్ని ఖర్చులు తగ్గించడం వలన పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు సంతోషంగా వారి పంటను అమ్ముకోగలరు రైతుల పంటను ఏ ఖర్చు తీయకుండా మార్కెట్లో అమ్ముకునే విధంగా అవకాశం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి ఇట్టి సమస్యను గుర్తించి మార్కెట్లను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ కోరుతున్నది. దాదాపు రైతులకు ఖర్చులు తగ్గి కొంచెం భారం తగ్గుతే మార్కెట్ ద్వారానే రైతులు పంటను అమ్ముకునే విధంగా చూడాలని శ్రీనివాస్ ప్రభుత్వాలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, కోశాధికారి సిరుల రవీందర్, కమిటీ సభ్యులు మొకిడే పీరయ్య, రాజుఇతరులు పాల్గొన్నారు.

సీఎం సభా ఏర్పాట్లపై సభ స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

ఈ నెల 16న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్ శివునిపల్లి లోను సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, శంకుస్థాపనలకు సంబందించిన శిలాఫలకాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి, మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలి, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలా చేయాలి, వివిఐపీ, మీడియా గ్యాలరీ ఏర్పాటు, వివిఐపీ పార్కింగ్ ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ నుండి సీఎం కాన్వాయి ఏ రూట్ లో రావాలి అనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అలాగే ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం వరకు సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, వసతులపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, కస్తూరిబా విద్యాలాయాల్లో ఫుడ్ సేఫ్టీ, వసతుల కల్పన, ఇతర అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 110 గురుకులాలు ఉన్నాయని, భోజనం, ఇతర వసతులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ కలెక్టర్ కు వివరించారు. గురుకులాల్లో తాగునీరు, టాయిలెట్స్, మెష్ డోర్స్, కాంపౌండ్ వాల్స్, ఇతర మౌలిక వసతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ గురుకులాల్లో సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటి పరిష్కరానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గురుకులాల్లో కల్పిస్తున్న వసతుల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గురుకులాల్లోని అన్ని వసతులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని, బియ్యం, పాలు, కూరగాయలు, ఇతర సరకులు నాణ్యతగా ఉండాలన్నారు. మైనర్ రిపేర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా గురుకులాలకు నీటి సరఫరా జరగాలన్నారు. సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఈవో వాసంతి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ గురుకులాల అధికారులు పాల్గొన్నారు.

శివనగర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం

బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ ఏసీ రెడ్డి నగర్ పరిధిలో విగ్రహ కమిటీ అధ్యక్షులు రేణుకుంట్ల శివ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం సమక్షంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు అతిధిగా హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయమని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానముందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలని తెలిపారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ గారి కృషి ఎంతో ఉందన్నారు.

కాకతీయ కెనాల్‌లో గుర్తు తెలియని శవం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

పై న ఉన్న గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందజ 30-35 సంవత్సరాలు ఉండి, నలుపు రంగు టీ షార్ట్, బ్లూ కలర్ లోయర్, ఎరుపు రంగు డ్రాయర్ %శజు దీూశ% బ్రౌన్ కలర్ సాండిల్స్ (చెప్పులు) వేసుకుని మేడలో వెండి చైన్ కలవు, ఇతను %ూ=ూ% (కాకతీయ కెనాల్) కెనాల్ నందు మునిగి నీటిలో కొట్టుకు పోతుండగా, ఈ రోజు అనగా 12-03-2025 రోజున ఉదయం అందజ 8.30 గంటల ప్రాంతం లో గుండ్ల సింగారం ప్రాంతం లో శవం ను వెలికి తీయడం జరిగింది. కావున ఇట్టి ఫోటో లో ఉన్న వ్యక్తి ని గుర్తించిన వారు క్రింది నెంబర్ లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వ గలరు.

ఆత్మీయులతో జన్మదిన వేడుకలు.

జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శాంతినికేతన్ హై స్కూల్ క్లాస్మేట్స్ (బ్యాచ్ 2000-2001) చిన్న నాటి దోస్తుల తో కలిసి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించానారు ,కేక్ కటింగ్ సెర్మని , మా చిన్ననాటి స్నేహితులతో అందరం ఒకరినొకరు కలుసుకొని వాళ్ళ సంతోషాన్ని షేర్ చేసుకుంటూ ఒక వేదిక పై కలుసుకోవడం చాలా ప్రత్యేకంగా ఉందని తెలియజేశారు దోస్తులతో కొంచెం సమయం గడపడం చాలా సంతోషంగా ఉందని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ ఫ్రెండ్స్ సందీప్, రేవతి , గోడిశాల నీలిమ, తరుణ్ కుమార్ , జీ .సందీప్ కుమార్, కైలాష్ సోనీ, అర్చన, శిల్ప, శ్వేతా, సి.హెచ్. అర్చన, ఎన్.సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను పదిసిరి శ్రీనివాస్ ఎల్.ఎల్.బి పూలమాలవేసి ప్రారంభించారు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

%వీ=ూ% భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మాదిగ ఆధ్వర్యంలో డిమాండ్స్ ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి ప్రకటించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ చట్టం వచ్చేంతవరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియమకాలు చేయకూడదని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేస్తూ 2వా రోజు నిరాహార దీక్షను కొనసాగిస్తున్నాము..